మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 6 - నవంబర్ - 2026 : పేజీలు 8

జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 05 మనంన్యూస్ : అనంతపురం నగరంలోని జేఎన్టీయూఏలో ఉన్న స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. జడ్పీటిసి,ఎంపిటిసిఎన్నికలు – 2026లో భాగంగా గురువారం పోలింగ్ ప్రక్రియ నిర్వహించగా, అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్స్‌లను నగరంలోని

మిగతా 2లో

నేరమయ రాజకీయాలకు ఆద్యుడు జగన్

❍ రాష్ట్రంలో మరోసారి తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది

❍ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..



ఉరవకొండ నవంబర్ 05 మనంన్యూస్ : నేరమయరాజకీయాలకు ఆద్యుడు జగన్ అని, రాష్ట్రంలో నేరమయ రాజకీయాలకు శ్రీకారం చుట్టి, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.ఎన్నికలసంఘాలను రాజకీయ అవసరాల కోసం దుర్వినియోగం చేయడంలో దేశంలోనే మొట్టమొదటి ముఖ్యమంత్రి ఆయనే అన్నారు. గతంలో ఎన్నికల కమిషనరే ప్రాణహాని ఉందని పొరుగు రాష్ట్రానికి వెళ్లి రక్షణ పొందాల్సిన పరిస్థితిని కల్పించింది జగన్ కాదా?స్థానికసంస్థల ఎన్నికల సమయంలో సీఈఓనే బెదిరించిన సంఘటనలు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ప్రజాస్వామ్యం గురించి, ఎన్నికల గురించి జగన్ మాట్లాడడం “దయ్యాలు వేదాలు వల్లించినట్లు” ఉందన్నారు. మొన్నటి పురపాలక సంఘాల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చిన తర్వాత, ఇప్పుడు అభూత ప్రచారాలు చేయడం ఆయన అసమర్థతకు నిదర్శనం అన్నారు. గత 30-40 సంవత్సరాలలో ఎన్నడూ లేనటువంటి విధంగా క్షేత్రస్థాయిలో ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయని, బెంగళూరు నుంచి నేషనల్ మీడియాను వెంటేసుకువచ్చి ఏదో జరిగి పోయిందంటూ తప్పుడు ప్రచారాలు

మిగతా 2లో

పోలింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



✦ ప్రతి ఓటరుకూ ఇబ్బందులు లేని వాతావరణం కల్పించాలి

✦ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన

✦ వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం

గోరంట్ల, నవంబర్ 5, మనం న్యూస్ : ఎన్నికల నిర్వహణలో చిన్న పాటి లోపాలకు కూడా తావుల కుండా.. ఓటు వేసేందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ గోరంట్లలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ గదులను పరిశీలిస్తూ ఓటర్లకు కల్పించాల్సిన కనీస సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు నీడ కోసం టెంట్ల ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు సులభంగా చేరుకునేలా ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సాఫీగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం ఓటరు జాబితా సవరణలు, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల సంఖ్య, ఇతర ఎన్నికలసంబంధిత అంశాలపై స్థానిక రెవెన్యూ, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను

మిగతా 2లో




సాకే లక్ష్మికి జాతీయ సాహసి బాలల పురస్కారం ఇవ్వాలి



➲ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ

➲ తోటి విద్యార్థిని ప్రాణాలు కాపాడేందుకు దుండగుడిని ఎదుర్కొన్న లక్ష్మి ధైర్యం అసాధారణం



SATYA KUMAR YADAV
Minister for Health, Family Welfare & Medical Education
Government of Andhra Pradesh

Room No. 311, 1st Floor, Building No. 5, A.P. Secretariat, Velagapudi, Amaravati - 522 238. Ph. No. 0863-244 5738 e-mail: satyakumar.yadav@ap.gov.in

AMARAVATI

Lr.No.311 /MINISTER (H,FW&ME)/2026, Dated: 01.11.2026

Respected Madam,

Sub: Andhra Pradesh – Sake Lakshmi, Class X Student, ZPHS Raptadu, Ananthapur District – Recommendation for National Bravery Award in recognition of her exceptional courage and selfless intervention – Reg.

*****

On 31 October 2026, a violent attack took place inside a classroom at Zilla Parishad High School, Raptadu, in Ananthapur District of Andhra Pradesh, where an assailant armed with a power chainsaw brutally attacked a Class X student, Gopika, during a lesson. Witnessing the assault, Kum. Sake Lakshmi, another student of the same school, courageously intervened amid the panic and confronted the assailant to shield her classmate, placing herself directly in harm's way and sustaining injuries to her legs in the process.

Lakshmi's courageous response in the face of grave danger reflects extraordinary presence of mind, compassion and selflessness. Her willingness to stand up for her classmate, without regard for her own safety, exemplifies the highest values of humanity and moral courage.

Kum. Sake Lakshmi hails from Ayyacharipalli village in Raptadu Mandal, Ananthapur District, Andhra Pradesh. Coming from an economically disadvantaged family and pursuing her education in a Government school, she has shown that courage and compassion are determined not by one's circumstances, but by the strength of one's character.

The exceptional bravery displayed by this young student from Andhra Pradesh deserves recognition at the national level. I therefore strongly recommend Kum. Sake Lakshmi for an appropriate National Bravery Award in recognition of her selfless intervention and remarkable courage. Such recognition would honour her exemplary conduct and inspire students across Andhra Pradesh and the country to uphold compassion, courage and responsibility, and to stand firmly for the safety and dignity of others.

With profound regards,

Yours sincerely,

(SATYA KUMAR YADAV)

The Hon'ble President of India, Rashtrapati Bhavan, New Delhi – 110004.

ధర్మవరం, నవంబర్ 5, మనంన్యూస్ : రాప్తాడు ఉన్నత పాఠశాలలో తోటి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనలో స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి దుండ గుడిని ఎదుర్కొన్న సాకే లక్ష్మిఅసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిందని రాష్ట్ర వైద్య,ఆరోగ్యకుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కొనియాడారు.లక్ష్మి సాహసానికి జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించాలని కోరుతూ నవంబర్ 1న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఆమెకు


మిగతా 2లో

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసిన 41వ వార్డు వైకాపా కౌన్సిలర్

■ గెలుపుతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం ■ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన యర్రగుంట్ల భాగ్యలక్ష్మి

ధర్మవరం నవంబర్ 5, మనంన్యూస్ : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధర్మవరంపట్టణంలోని 41వ వార్డు (మారుతీనగర్) నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందిన యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి, స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వార్డులో తాగునీరు, అర్హులకు పింఛన్లు, ఇంటి స్థలాలు, గృహ నిర్మాణ పథకాలు, రహదారులు, కాలువలు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు,అంగన్‌వాడీకేంద్రాలు వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి

మిగతా 2లో



ఎంపీటీసీలు/జెడ్పీటీసీల 2వ సాధారణ ఎన్నికలు 2026

(పోలింగ్ రోజున (05.11.2026) ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ప్రతి 2 గంటలకు పంపవలసినది)

పోలింగ్ శాతాన్ని చూపే నివేదిక

తేదీ: 05-11-2026

క్ర.సం.	మండలం పేరు	ఎంపీటీసీ సంఖ్య	జెడ్పీటీసీ సంఖ్య	మొత్తం ఓటర్ల సంఖ్య	పోలైన ఓట్ల సంఖ్య	పోలైన పురుష ఓట్ల సంఖ్య	పోలైన మహిళా ఓట్ల సంఖ్య	పోలైన ఇతర ఓట్ల సంఖ్య	పోలైన ఓట్ల శాతం
1	అనంతపురం	29	1	128125	72609	35967	36640	2	56.67%
2	ఆత్మకూరు	7	1	33381	26065	13259	12806	0	78.08%
3	బెలుగుప్ప	12	1	36639	27025	13510	13515	0	73.76%
4	బొమ్మనహాళ్	16	1	46808	35679	17837	17836	6	76.22%
5	బ్రహ్మసముద్రం	12	1	35189	28028	14045	13983	0	79.65%
6	బుక్కురాయసముద్రం	14	1	62002	41270	20492	20778	0	66.56%
7	డి. హిరేహాళ్	13	1	37100	29241	14481	14760	0	78.82%
8	గార్లదిన్నె	14	1	46165	32688	16330	16358	0	70.81%
9	గుమ్మఘట్ట	14	1	39937	30813	15423	15390	0	77.15%
10	కళ్యాణదుర్గం	13	1	38844	31231	15677	15554	0	80.4%
11	కంబదూరు	15	1	43285	32701	16518	16183	0	75.55%
12	కణేకల్	18	1	53482	40007	19755	20252	0	74.8%
13	కుడేరు	11	1	32420	25453	12846	12607	0	78.51%
14	కుందుర్పి	15	1	44470	34779	17383	17396	0	78.21%
15	నార్పల	15	1	47116	34888	17611	17274	3	74.05%
16	పెద్దపప్పూరు	4	1	28308	20554	10614	9740	0	72.61%
17	పెద్దవడుగూరు	4	1	37331	23520	12334	11186	0	63%
18	పుట్టూరు	11	1	31201	20788	11635	9153	0	66.63%
19	రాప్తాడు	10	1	35754	25691	12807	12884	0	71.85%
20	రాయదుర్గం	12	1	34570	26547	13210	13337	0	76.79%
21	శెట్టూరు	12	1	34643	27421	13592	13829	0	79.15%
22	శింగనమల	12	1	34171	25971	13058	12912	1	76%
23	తాడిపత్రి	8	1	51379	36637	19490	17147	0	71.31%
24	ఉరవకొండ	19	1	68282	46890	23418	23470	2	68.67%
25	వజ్రకరూరు	9	1	43857	28496	14606	13885	5	64.97%
26	విడపనకల్	13	1	44686	31896	16126	15770	0	71.38%
27	యాడికి	12	1	46575	31531	16597	14932	2	67.7%
28	ఎల్లనూరు	9	1	29200	20914	10984	9930	0	71.62%
	మొత్తం	353	28	1244920	889333	449805	439507	21	71.44%

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 31 మండలాలు ఉండగా 28 మండలాలలో ఎన్నికలు జరిగాయి . గుంతకల్లు నియోజకవర్గం లోని గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాలకు సంబంధించి ఎంపీటీసీ, జెడ్పీటీసిలు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. నవంబర్ ఐదు న జిల్లాలో జరిగిన 28 మండలాలలో జరిగిన ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికల్లో పోలైన ఓట్లు ఈ విధంగా ఉన్నాయి.

(కలెక్టరేట్, మనం న్యూస్, అనంతపురం)

పోలింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

తప్పనిసరిగా పాటించాలని, అప్పగించిన బాధ్యతలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్వో డాక్టర్ ప్రకాష్, తహసీల్దార్ మధునాయక్, ఎంపీడీవో కమలాబాయి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

జేఎన్టీయూఏలో ఉన్న స్ట్రాంగ్ రూంలకు తరలించగా, జాయింట్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఇప్పటివరకు ఎన్ని బ్యాలెంట్ బాక్సులు స్ట్రాంగ్ లకు చేరుకున్నాయి, ఇంకా ఎన్ని రావాల్సి ఉంది, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తీసుకున్న చర్యల గురించి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని ఆదేశించారు. ఆర్డీఓ ప్రేమంత కుమార్, అధికారులు పాల్గొన్నారు

సాకే లక్ష్మికి జాతీయ సాహస బాలల పురస్కారం ఇవ్వాలి

జాతీయ సాహస బాలల పురస్కారం (నేషనల్ బ్రేవరీ అవార్డు) అందించాలని సిఫార్సు చేశారు.ఆపద సమయంలో తన ప్రాణాలకు ప్రమాదం ఉందని తెలిసినా వెనుకడుగు వేయకుండా తోటి విద్యార్థినికి రక్షణగా నిలవడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. లక్ష్మి ప్రదర్శించిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిస్వార్థ సేవ దేశంలోని విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన లక్ష్మి తన సాహసంతో ధైర్యం, మానవత్వం, బాధ్యత వంటి గొప్ప విలువలను చాటిచెప్పిందని మంత్రి ప్రశంసించారు. ఆమె తెగువకు జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతిని కోరారు.

నేరమయ రాజకీయాలకు ఆద్యుడు జగన్

చేయడమే జగన్ పనిగా పెట్టుకున్నార న్నారు.ఉరవకొండ, కూడేరు మండలాల్లో ఏజెంట్లను అరెస్ట్ చేశారని, ఏజెంట్లు కూర్చోలేదని జగన్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వైకాపా ఏజెంట్లు కూర్చున్న ఫొటోలు, పోలింగ్ బాక్సులపై వారు సంతకాలు పెట్టిన రికార్డులు స్పష్టంగా ఉన్నాయన్నారు. కూడేరు మం డలంలో పోలింగ్ బాక్సును ఎత్తుకెళ్లింది వైకాపా వాళ్లేనని, ఆ తర్వాత పోలీసులపై దాడి చేసి తిరిగి పోలీసుల మీదే తప్పుడు ప్రచారాలు చేయడం “దొంగే దొంగ అన్నట్లు” ఉందన్నారు.రాష్ట్రంలో మరో సారి తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన మెజారిటీలను మించి రాబోయే ఫలితాలు ఉండబోతున్నాయి. ఓటమి భయంతోనే వైకాపా నాయకులు ఇలాంటి సిగ్గుమాలిన నాటకాలకు తెరలేపుతున్నారన్నారు.

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసిన 41వ వార్డు వైకాపా కౌన్సిలర్

చేసిన సేవలను గుర్తించి, తనపై నమ్మకంతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించిన 41వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఎవరికైనా కష్టం వచ్చినా కుటుంబ సభ్యురాలిగా అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడన్నపల్లి కేశవరెడ్డి, చందనరెడ్డి, హరిప్రియరెడ్డి,అనిల్‌రెడ్డి,దేవరకొండరమేష్,కృష్ణారెడ్డి, శివరాయల్, సుధాకర్, శేఖర్,రాజారెడ్డి,కృష్ణమూర్తి,శంకరరెడ్డి, దాసరి శివ,ప్రసాద్‌తదితరులతో పాటు వార్డువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కౌన్సిలర్లకు సీపీఎం శుభాకాంక్షలు

పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి
సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున

రాయదుర్గం, నవంబరు 5 మనంన్యూస్ : ఈ నెల 1వ తేదీన జరిగిన రాయదుర్గం పురపాలక సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన అన్ని పార్టీల నూతన కౌన్సిలర్లకు సీపీఎం పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున తెలిపారు. అదేవిధంగా పురపాలక సంఘ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన టంకశాల హనుమంతుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా రాయదుర్గం పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సీపీఎం పార్టీ కోరుకుంటోందని బి. మల్లికార్జున పేర్కొన్నారు.

పేరుకే ఫస్ట్ ఎయిడ్..?



ప్రథమ చికిత్స కేంద్రం పేరుతో వైద్య సేవల నిర్వహణ జరుగుతోందా? ఫస్ట్ ఎయిడ్ అందించాల్సిన చోట డాక్టర్ల తరహాలో చికిత్సలు అందిస్తున్నారా? సెలైన్లు, ఇంజక్షన్ల వినియోగానికి అవసరమైన అర్హతలు, అనుమతులు ఉన్నాయా? ప్రస్తుతం అనంతపురం నగరంలో రోహిణి ప్రథమ చికిత్స కేంద్రంపై ఈ ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి.

- రోహిణి ప్రథమ చికిత్స కేంద్రంలో యథేచ్ఛగా సెలైన్లు, ఇంజక్షన్ల వినియోగం?
- మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు సైతం ఇంజక్షన్లు, సెలైన్ల వాడకం
- ప్రథమ చికిత్స కేంద్రం పరిధి దాటి చికిత్సలు అందిస్తున్నారనే ఆరోపణలు
- నిబంధనల ఉల్లంఘనపై విచారణ జరపాలని స్థానికుల డిమాండ్
- ప్రాణ నష్టం జరగకముందే అధికారులు మేల్కొనాలని హితవు
- అర్హతలు, అనుమతులపై అనుమానాలు..?
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ ?
- కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని స్థానికుల ఎదురుచూపు

అనంతపురం నవంబర్ 5 మనంన్యూస్ : అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో ఆర్టీవో కార్యాలయ సర్కిల్ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో స్టేట్ బ్యాంక్ ఏటీఎం పక్కన ఉన్న రోహిణి ప్రథమ చికిత్స కేంద్రం వ్యవహారంపై స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రథమ చికిత్స కేంద్రంగా కొనసాగుతున్న ఈ కేంద్రంలో సెలైన్లు ఎక్కించడం, ఇంజక్షన్లు ఇవ్వడంవంటి వైద్యసేవలుయథేచ్ఛగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు సైతం చికిత్సలు అందిస్తున్నాయి. సాధారణ ప్రథమ చికిత్సకు పరిమితం కావాల్సిన కేంద్రంలో వైద్యుల పర్యవేక్షణ, అవసరమైన అర్హతలు లేకుండా చికిత్సలు అందిస్తే రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **అధికారుల ఎక్కడ?...** నగర నడిబొడ్డున, కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన మార్గంలోనే ఇలాంటి ఆరోపణలు వినిపిస్తున్నా సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లలేదా? వెళ్లినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేంద్రానికి ఉన్న అనుమతులు, నిర్వాహకుల అర్హతలు, అందిస్తున్న వైద్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **ప్రమాదం జరిగాక స్పందిస్తారా? ముందే మేల్కొంటారా?...** వైద్యం పేరుతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే పరిస్థితులు ఏర్పడకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో మరింత జాగ్రత్త అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి రోహిణి ప్రథమ చికిత్స కేంద్రంపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అనంతపురం జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో 71.44 శాతం పోలింగ్ నమోదు



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 05 మనం న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ 2వ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. కూడేరు మండలంలోని మరుట్ల రెండవ కాలనీ లో టిడిపి, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. టిడిపి వర్గానికి పోలీసులు వత్తాసు పలుకు తున్నారని వైసీపీ వర్గం వ్యతిరేకించిఘర్షణకు దిగింది. పోలింగ్ కేంద్రంలో ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఎత్తుకొని వచ్చి అందులో బ్యాలెట్ పత్రాలను బయట కుమ్మరించారు. ఇక్కడ ఎన్నికలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నవంబర్ 5వ తేదీన జరిగిన ఈ పోలింగ్‌లో సాయంత్రం 5.00 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 71.44 శాతం పోలింగ్ నమోదైంది. **ఓటర్ల ఉత్సాహం:** జిల్లాలోని 28 మండలాల్లో 28 జెడ్పీటీసీ, 353 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,44,920 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం 5 గంటల వరకు 8,89,333 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేశారు. పోలైన మొత్తం ఓట్లలో పురుష ఓటర్లు 4,49,805 కాగా, మహిళా ఓటర్లు 4,39,507 మంది, ఇతరులు 21 మంది ఉన్నారు. **కళ్యాణదుర్గంలో అత్యధికం..** అనంతపురంలో అత్యల్పం:పోలింగ్ శాతానికి వస్తే, కళ్యాణదుర్గం మండలంలో ఓటర్లు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మండలంలో జిల్లాలోనే అత్యధికంగా 80.4 శాతం పోలింగ్ నమోదైంది. దీని తర్వాత బ్రహ్మసముద్రం (79.65 శాతం), శెట్టూరు (79.15 శాతం), డి. హిరేహాళ్ (78.82 శాతం), కుడేరు (78.51 శాతం), కుందుర్పి (78.21), మరియు ఆత్మకూరు (78.08 శాతం) మండలాల్లో కూడా 78 శాతానికి పైగా ఉత్సాహంగా పోలింగ్ జరిగింది.కానీ, పట్టణ ప్రాంతమైన అనంతపురం మండలంలో మాత్రం ఓటర్లు నిరాసక్తత చూపారు. ఇక్కడ అత్యల్పంగా కేవలం 56.67 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. **ప్రముఖుల ఓటు హక్కు:** అనంతపురం జిల్లా గంగులవాయిపాళ్యం పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ సీడబ్ల్యూసీ (సి డబ్ల్యూ సి) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి సాధారణ పౌరుడిలా క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళి, భద్రత: జిల్లాలో అత్యధిక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ మధ్య అధికారులు పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. **చెదురుమదురు సంఘటనలు:** కూడేరు మండలం మరుట్ల, బెస్తరపల్లి లాంటి కొన్ని గ్రామాల వద్ద రాజకీయ వర్గాల మధ్య తోపులాటలు, బ్యాలెట్ బాక్స్ దెబ్బతినడం వంటి చిన్నపాటి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ, పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలింగ్ పూర్తి కావడంతో బ్యాలెట్ పెట్టెలను భద్రపరిచేందుకు అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్నారు. శనివారం (నవంబర్ 7న) ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

- కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీలో టిడిపి, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ
- బ్యాలెట్ పత్రాలను బయటకు పడవేసిన నాయకులు
- ఓ వర్గానికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని వ్యతిరేకించిన పార్టీ నేతలు

వెల్లడించనున్నారు.- ప్రముఖుల ఓటు హక్కు: అనంతపురం జిల్లా గంగులవాయిపాళ్యం పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ సీడబ్ల్యూసీ (సి డబ్ల్యూ సి) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి సాధారణ పౌరుడిలా క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళి, భద్రత: జిల్లాలో అత్యధిక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ మధ్య అధికారులు పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.**చెదురుమదురు సంఘటనలు:** కూడేరు మండలం మరుట్ల, బెస్తరపల్లి లాంటి కొన్ని గ్రామాల వద్ద రాజకీయ వర్గాల మధ్య తోపులాటలు, బ్యాలెట్ బాక్స్ దెబ్బతినడం వంటి చిన్నపాటి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ, పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.పోలింగ్ పూర్తికావడంతో బ్యాలెట్ పెట్టెలను భద్రపరిచేందుకు అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్నారు. శనివారం (నవంబర్ 7న) ఓట్లలెక్కింపుచేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

ఎన్నికల విధులలో ఉండగా గుండెపోటుతో మృతి చెందడం విచారం

– ఎన్నికల విధుల్లో పోలింగ్ అధికారి హరిత మృతిపట్ల సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి విచారం, ప్రగాఢ సానుభూతి

అనంతపురం, నవంబర్ 05 మనం బ్యూరో :



అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంట పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురై పోలింగ్ అధికారి హరిత గౌడ్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా డి. హీరేహాల్ మండలం పూలకుర్తి గ్రామంలో హరిత(58) ఎంపీయూపీ పాఠశాలలోసెకండరీగ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆమె కూడేరు మండలం కాడదారకుంట పోలింగ్ కేంద్రంలో విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో శ్వాస సంబంధిత సమస్య తలెత్తడంతో పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య బృందం వెంటనే ఆమెను కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించింది. అక్కడ అత్యవసర వైద్య చికిత్స అందించినప్పటికీ గురువారం మధ్యాహ్నం 12.50 గంటలకు ఆమె మరణించారు. హరిత మృతి పట్ల ముఖ్యమంత్రి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగాఉంటుందని భరోసా ఇచ్చారు.హరిత ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఎన్నికల విధుల్లో పోలింగ్ అధికారి మృతి పట్ల ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం:అనంతపురం జిల్లా, కూడేరు మండలం, కాడదారకుంటలో ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ అధికారి హరిత గౌడ్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. హరిత గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని ప్రయోజనాలు జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ప్రగాఢ సానుభూతిని తెలిపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్:అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంటలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న టీచర్ హరిత గౌడ్ గుండెపోటుతో కన్నుమూయడం చాలా బాధాకరం. అస్వస్థతకు గురైన వెంటనే అత్యవసర వైద్యం అందించినా ఫలితం లేక మృతి చెందడం ఈ విషాదం నెలకొంది. వారికినివాళులుఅర్పిస్తున్నాను.కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గుండెపోటుతో మృతి



అనంతపురం, నవంబర్ 05 మనంన్యూస్ :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సహాయ మలేరియా అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు (60) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. మలేరియా అధికారి కార్యాలయంలో సబ్ యూనిట్ మలేరియా అధికారుల సమావేశంలో ఉండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ కుమార్ హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో. డాక్టర్ మనోజ్ సిపిఆర్ చేసిన అనంతరం కొంత కోలుకుని ఊపిరి తీసుకున్నారు. ఆసుపత్రిలో సాయంత్రం తీవ్ర గుండెపోటు మరోసారి రావడంతో ఆయన మరణించారు. కర్నూలు జిల్లాకు చెందిన ఆయనకు భార్యతో పాటు కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు ..ఆయన మృతదేహాన్ని జిల్లా ఎన్జి జీవో సంఘం అధ్యక్షులు జే క్కుల మాధవ్ సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. సబ్ యూనిట్ అధికారులు బత్తుల కోదండరామిరెడ్డి, శ్రీధరు, రమేష్, మద్దయ్య, హరి కృష్ణ ,రామకృష్ణ, మధు, రాజేష్ తదితరులు నివాళులు అర్పించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..

నసనకోటలో ఓటు వేసిన రాప్తాడు ఎమ్మెల్యే, నల్లచెరువు జెడ్పీటీసీ అభ్యర్థి



ధర్మవరం(రామగిరి), నవంబర్ 5 మనంన్యూస్ : ధర్మవరం డివిజన్ పరిధిలోని రామగిరి మండలం నసనకోట గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, నల్లచెరువు జెడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు.



సాకే లక్ష్మికి జాతీయ సాహస బాలల పురస్కారం ఇవ్వాలి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ
- తోటి విద్యార్థిని ప్రాణాలు కాపాడేందుకు దుండగుడిని ఎదుర్కొన్న లక్ష్మి ధైర్యం అసాధారణం

ధర్మవరం, నవంబర్ 5, మనంన్యూస్ :

రాప్తాడు ఉన్నత పాఠశాలలో తోటి విద్యార్థినిపై జరిగినదాడిఘటనలో స్నేహితురాలిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి దుండగుడిని ఎదుర్కొన్న సాకే లక్ష్మి అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కొనియాడారు.లక్ష్మి సాహసానికి జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించాలని కోరుతూ నవంబర్ 1న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఆమెకు జాతీయ సాహస బాలల పురస్కారం (నేషనల్ బ్రేవరీ అవార్డు) అందించాలని సిఫార్సు చేశారు.ఆపద సమయంలో తన ప్రాణాలకుప్రమాదం ఉందని తెలిసినా వెనుకడుగు వేయకుండా తోటి విద్యార్థినికి రక్షణగా నిలవడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. లక్ష్మి ప్రదర్శించిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిస్వార్థ సేవ దేశంలోని విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమనితెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన లక్ష్మి తన సాహసంతో ధైర్యం, మానవత్వం, బాధ్యత వంటి గొప్ప విలువలను చాటిచెప్పిందని మంత్రి ప్రశంసించారు. ఆమె తెగువకుజాతీయస్థాయిలోతగినగుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతిని కోరారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

గార్లదిన్నె, నవంబర్ 5 మనం న్యూస్:

- గార్లదిన్నెలో 70.92 శాతం పోలింగ్ నమోదు
- 46,165 మంది ఓటర్లకు గాను 32,738 మంది ఓటుహక్కు వినియోగం
- పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా పోలింగ్

గార్లదిన్నె మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో మొత్తం 46,165 మంది ఓటర్లు ఉండగా, వారిలో 32,738 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 70.92 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి మంజుల, ఇన్‌చార్జ్ ఎంపీడీవో బాబా ఫక్రుద్దీన్ వెల్లడించారు.ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పురుషులు, మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలీసుల పటిష్ట బందోబస్తు...ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచారు. పోలీసుల నిరంతర పర్యవేక్షణతో మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగింది.ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. మొత్తంగా గార్లదిన్నె మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల ఏర్పాట్లపై ఆరా



డి. హీరేహాల్ నవంబర్ 5 మనంన్యూస్ :

మండలపరిధిలోని గోడిసలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంతరెడ్డి టీ. ధనుంజయరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.అనంతరం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినఏర్పాట్లుచేయాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగావినియోగించుకోవాలనిపిలుపునిచ్చారు.ముఖ్యంగాయువత ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటింగ్ సరళిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు









గార్లదిన్నె నవంబర్ 5 మనంన్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థి గంజే నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను, ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న విధానాన్ని గమనించారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

గుడిబండలో ప్రశాంతంగా 63% పోలింగ్



గుడిబండ నవంబర్ 5 మనంన్యూస్ : గుడిబండ మండల వ్యాప్తంగా 15 పంచాయతీ గ్రామాల్లోని 15 ఎంపీటీసీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికలు 63% ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల సమన్వయంతో గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 6 గంటల కు ప్రారంభమై సాయంత్రం 5గంటల వరకు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుష ఓటర్లతో పాటు మహిళా ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిషత్, తహసిల్దారు అధికారుల సమన్వయంతో ఎన్నికల సిబ్బంది ఓటింగ్ సరళిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించారు. వికలాంగులకు ఓటు వేయడానికి అనుకూలంగా అధికారులు వీల్ చైర్ లను అందించారు ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తిళ్లు లేకుండా గుడిబండమండలగ్రామాలప్రజలుతమఓటు హక్కును వినియోగించుకున్నారు.

లేపాక్షి మండలంలో 73.77 శాతం పోలింగ్ నమోదు

– ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



లేపాక్షి, నవంబర్ 05, మనంన్యూస్: మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల సమయానికి 73.77 శాతం పోలింగ్ నమోదైంది. మండల వ్యాప్తంగా మొత్తం 36,263 మంది ఓటర్లు ఉండగా, 26,753 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం 9 గంటలకు 13.07 శాతం, 11 గంటలకు 31.43 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 50.98 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 64.23 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల సమయానికి పోలింగ్ శాతం 73.77కు చేరుకుంది.మండలంలోని మైదుగుళం ఎంపీటీసీ స్థానంలో అత్యధికంగా 86.44 శాతం పోలింగ్ నమోదవగా, లేపాక్షి-3 స్థానంలో అత్యల్పంగా 68.84 శాతం పోలింగ్ నమోదైంది. మిగిలిన ఎంపీటీసీ స్థానాల్లోనూ ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా లేపాక్షి మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

తన ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న

అమరాపురం, నవంబర్ 05,మనంన్యూస్: మండల కేంద్రమైన అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా 16వ పోలింగ్ స్టేషన్ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విదంగా ఆయన సతీమణి శ్రీమతి శివమ్మ, కుమార్తె, కుమారులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా తమ ఓటు హక్కును వినియోంచుకోవాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.





ప్రశాంతంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు...!

■ ధర్మవరం మండలంలో 91.45 శాతం పోలింగ్ నమోదు ■ అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు.. అప్రమత్తమైన పోలీసులు



ధర్మవరం నవంబర్ 5 మనంన్యూస్ : ధర్మవరం మండల వ్యాప్తంగా జెడ్పీటీసీ, 13 ఎంపీటీసీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మొత్తం 34,780 మంది ఓటర్లకు గాను 31,805 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.45 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మానాయక్, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ తెలిపారు.
45 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణ.... మండలంలోని చిగిచెర్ల, దర్శనమల, ధర్మపురి, ఏలుకుంట్ల, గొట్లూరు, కునుతూరు, మల్కాపురం, మల్లకాలువ, పోతుకుంట, పోతుల నాగేపల్లి, రావులచెరువు, రేగాటపల్లి, తుమ్మల ఎంపీటీసీ స్థానాలతో పాటు జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 45 పోలింగ్ కేంద్రాల్లో 220 మంది సిబ్బంది పీఓ, ఏపీఓలుగా, ఇతర ఎన్నికల విధుల్లోపాల్గొనిపోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. చెదురుమదురు ఘటనలు.. అప్రమత్తమైన పోలీసులు...పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ధర్మవరం డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ రెడ్డప్ప, ఎస్సై





రాజశేఖర్‌గట్టిపోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. సుబ్బారావుపేట, కునుతూరు పోలింగ్ కేంద్రాల వద్ద చెదురుమదురు గొడవలు చోటుచేసుకోగా, పోలీసులు వెంటనే అప్రమత్తమై ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టారు. దీంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.







ప్రశాంత వాతావరణంలో ఓటింగ్...పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణలో రూట్ ఆఫీసర్లు ముస్తఫా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ధర్మవరం మండలంలోని చింతలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, తెలుగుదేశం జడ్పీటీసీ అభ్యర్థి భీమనేని శ్వేత ఉప్పనేసిన పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి అప్పి రెడ్డి గారి అరుణమ్మ రేగాటపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పోతుకుంట గ్రామ బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజు,గొట్లూరు పోలింగ్ బూత్‌లో తెలుగుదేశం అభ్యర్థి శ్రీనివాసులు ఆయా ఎంపిటిసిలు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



డి.హీరేహాల్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు

78.82 శాతం పోలింగ్ నమోదు.. మహిళా ఓటర్లలో అధిక స్పందన

డి.హీరేహాల్, నవంబర్ 5 (మనం న్యూస్): డి.హీరేహాల్‌మండలంలో గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది ఏర్పాట్లు చేయగా, పోలీసులు భద్రతను పర్యవేక్షించారు. మహిళలు, వృద్ధులు కూడా పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేశారు. మండలవ్యాప్తంగా మొత్తం 37,100 మంది ఓటర్లు ఉండగా, వారిలో 29,241 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 78.82 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 18,478 మంది పురుష ఓటర్లకు గాను 14,481 మంది ఓటువేయగా 78.37 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే 18,617 మంది మహిళా ఓటర్లకు గాను 14,760 మంది ఓటు వేయడంతో 79.28 శాతం పోలింగ్ నమోదైంది. ఇతర ఓటర్లు ఐదుగురు ఉండగా,వారిలోఎవరూ ఓటు హక్కును వినియోగించుకోలేదు.పురుషులతోపోలిస్తే మహిళా ఓటర్లు 0.91శాతంఅధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగడంతో ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.ఓటర్లుప్రజాస్వామ్య స్ఫూర్తితో తమ ఓటు హక్కును వినియోగించు కోవడంతో ఎన్నికల పోలింగ్ విజయవంతంగా ముగిసింది.

ఓటుతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన ఓటర్లు

మండల వ్యాప్తంగా 71.36 శాతం పోలింగ్



చెన్నేకొత్తపల్లి, నవంబర్ 5 మనం న్యూస్ : స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఎన్నికల పోలింగ్ చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని వివిధ పంచాయతీలు, గ్రామాల్లో ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగింది. మండల వ్యాప్తంగా మొత్తం 71.36 శాతం పోలింగ్ నమోదైనట్లుఎన్నికలఅధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనడంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.ఎన్నికలనిర్వహణలో భాగంగా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేపట్టగా, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగావ్యవహరించడంతోపోలింగ్ ప్రశాంతంగాముగిసింది.ప్రశాంతంగాపోలింగ్ ముగియడంతోఅధికారులుపోలీసులుఊపిరి పీల్చుకున్నారు.



బత్తలపల్లిలో ముగిసిన ప్రాదేశిక ఎన్నికలు



■ ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ■ మండలంలో 72.45శాతం పోలింగ్ నమోదు



బత్తలపల్లి, నవంబర్ 5 మనంన్యూస్ : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో ఓటర్లు సజావుగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.గురువారంఒక జడ్పీటీసీ,7 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎన్నికల్లో ఓటు వేయడానికి ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఉదయం నుండి బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఒకటి రెండు చోట్ల స్వల్ప ఘటనలు మినహా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. మండల వ్యాప్తంగా మొత్తం 32,709 మంది ఓటర్లు ఉండగా, వారిలో 23,697 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో 72.45 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగపుల్లమరావు వెల్లడించారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, పురుషులు,యువ ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు.ఉదయం నుంచి కొనసాగిన పోలింగ్ చివరి వరకు ఓటర్ల సందడి కనిపించింది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఆయన ఆదేశాల మేరకు డీఎస్పి,ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్,బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.మొత్తం 36 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించి నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు.భద్రతా విధుల్లో సీఐలతో పాటు ఇద్దరు ఎస్సైలు,70 మంది పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలతో పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. సమస్యాత్మక పరిస్థితులుతలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ బందోబస్తును కొనసాగించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మండలంలోని పోట్లమర్రి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీచేసి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.











ప్రశాంతంగా ముగిసిన స్థానిక ఎన్నికల సమరం

■ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహణ ■ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు

■ పోలింగ్ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ■ ఎస్పీకి, కలెక్టర్కు కృతజ్ఞతలు తెలుపుతున్న మండల ప్రజానీకం



బుక్కరాయసముద్రం నవంబర్ 5, మనంన్యూస్: మండల వ్యాప్తంగా నిర్వహించిన స్థానిక పోరుకు మండల ప్రజలు ప్రశాంతంగా ఎటువంటి గొడవలు లేకుండా వారి ఓటును వినియోగించుకున్నారు,బుక్కరాయసముద్రం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఏర్పాట్లతో ఏర్పాటు చేసిన సౌకర్యాల నడుమ ప్రతి ఒక్కరూ వారి ఓటుని వినియోగించుకున్నారని, అధికారులు ఇరు పార్టీలకు సంబంధించిన జడ్పిటిసి అభ్యర్థుల బంధువులు తెలియజేశారు.ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయా లేదా అని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను పరిశీలించి ఎలాంటి ఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా చూసుకోవాలని అధికారులకు వెల్లడించారు, అనంతరం ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పిటిసి అభ్యర్థుల భర్తలు మీడియా ముఖంగా మాట్లాడుతూ, ఎలాంటి ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా అత్యంత విలువైన ఓటును ఉపయోగించుకున్న ఓటర్ మహాశయాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనల జోలికి పోకుండా, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి వాళ్ల కృతజ్ఞతలు తెలియజేశారు, ఎన్నికల వేళ ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగి ఉంటే ఎన్నికలు ముగిసిన అనంతరం వాటిని మనసులో పెట్టుకొనిఎలాంటిగొడవలు, అల్లర్లకు తావివ్వకుండా ప్రశాంత జీవనం గడపాలని వారు ఈ సందర్భంగాతెలియజేశారు.మండలవ్యాప్తంగా పోలింగ్ సరళి 66% నమోదైనట్లుగా అధికారులు వెల్లడించారు.మండలప్రజలుపోలీసు వారు నిర్వహించిన బందోబస్తు గురించి మాట్లాడుకుంటూ శభాష్ పోలీస్ అంటూ మాట్లాడుకోవడం మరో విశేషం.





ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

భారీ పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు

బొమ్మనహాల్, నవంబరు 5, మనం న్యూస్: మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మండల ఎస్సై నభి రసూల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసేందుకు పోలీసులు తగిన భద్రత కల్పించారు. పోలీసుల సమర్థవంతమైన విధుల నిర్వహణతో మండల వ్యాప్తంగాఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలులేకుండాప్రశాంతంగా ముగియడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు



తన ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



మడకశిర, నవంబర్ 05,మనంన్యూస్: మడకశిర మండలం గంగులవాయి పాళ్యంలోని పోలింగ్ స్టేషన్ లో గురువారం మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి తన హక్కును వినియోగించుకున్నారు. గురు వారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సరళి పట్ల ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరుకూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా రఘువీరారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.అదేవిదంగా పెద్దాయన సతీమణి శ్రీమతి సునీతరఘువీర్, తనయుడు అమిత్ వీర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి. ప్రభాకర్ రెడ్డి తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన గెలుపును ఖరారు చేసుకున్న వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు



అమరాపురం, నవంబర్ 05,మనంన్యూస్: అమరాపురంమండలం,పంచాయతీ కేంద్రమైన హలుకురులో అమరాపురం మండలం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు గురువారం ఉదయం తన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి తన విజయంను ఖరారుచేసుకోవడంవిశేషం. అమరాపురం మండలంలోగురువారం జరిగినఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

నేడు మెగా రక్తదాన శిబిరం



అనంతపురం, నవంబర్ 5 మనంన్యూస్ : స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉమ్మడి జిల్లాల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మంచికి, మానవతకు, సేవా దృక్పథానికి పేరు పొందిన చైర్ పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున రక్తదాతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రక్తదానం చేసి మానవతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్తరమైన రక్తదాన శిబిరం ఉదయం 9 గంటలకు పాఠశాల ప్రాంగణంలోనే ప్రారంభమవుతుందని, రక్త దాతలు, తల్లిదండ్రులు, ప్రజలు విశేషంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కూటమి నాయకులు

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



డి. హీరేహాళ్ నవంబర్ 5 మనంన్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కూటమి నాయకులు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు,జడ్పీటీసీ అభ్యర్థి ఎం. వన్నూరు స్వామి పాల్గొన్నారు.

నగర అభివృద్ధి కోసం పాటుపడతా..

■ ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. అయినా నిలబడ్డాం ■ అనంత నగర ప్రజలకు రుణపడి ఉంటా ■ నగర మేయర్ రమేష్ గౌడ్ ■ మా కల.. మా లక్ష్యం నెరవేరింది ■ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, నవంబర్ 05, మనంన్యూస్ :
అనంతపురం నగర అభివృద్ధికి పాటుపడతానని, కులమతాలను అన్ని కలుపుకుని అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం సీపీఐ పార్టీకార్యాలయంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా.. భయపడకుండా ఎదురు నిలబడి ఈరోజు మేయర్ గా నిలవడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ నాయకులు అందరూ నా గెలుపుకి కృషి చేశారని, అందుకు వారికి తాను రుణపడి ఉంటానని తెలిపారు. అన్ని మతాలు, కులాలను ఏకం చేస్తూ అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి ఉంటూ అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు.



మా లక్ష్యం.. మా కల నెరవేరింది... సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు సీపీఐ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంతో కృషి చేశామని, బీజేపీ అభ్యర్థి ఓటమితో తమ లక్ష్యం.. మా కల నెరవేరిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. ఓటర్లు కూటమి ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పారని అందుకు నగర ప్రజలకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ మతోన్మాద వ్యక్తులను ఓడించేందుకు చేసిన కృషి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతపురం నగరానికి రమేష్ గౌడ్ లాంటి వ్యక్తి మేయర్ గా రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయనకు తోడుగా తామంతా ఎప్పుడు వెన్నంటి ఉంటామని తెలిపారు. బీజేపీ అనంతపురం నగరాన్ని తన గుప్పిట్లోకి తీసుకొని కులమతాలపై చిచ్చుపెట్టేందుకే ఎన్ని కుట్రలు చేశారని, అయినా నగర ప్రజలు బీజేపీ అభ్యర్థికి తగిన బుద్ధి చెప్పారని తెలియజేశారు. ఎన్నికల్లో వ్యక్తులను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. వాటిని తిరస్కరించి వైసీపీ గెలుపుకు పునాదులు వేశారని, అనంతపురం నగరంలో ఎన్నికల ప్రశాంతంగా జరగకూడదు అనే సదుద్దేశంతో బీజేపీ ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులను తరలించి గొడవలు సృష్టించడం జరిగిందన్నారు. అనంతపురం నగర అభివృద్ధికి తాము ఎప్పుడు రమేష్ గౌడ్ కు అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వంతో నిధులు రాబట్టేందుకు తాము పోరాడేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

మేయర్ గా రమేష్ ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు... సీపీఐ జిల్లా నాయకులు

అనంతపురం నగర స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ ను మేయర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అనంతపురం నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐనాయకులు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో బీజేపీ అభ్యర్థి అజేష్ బాబు రాకూడదు అనే లక్ష్యంతోనే సీపీఐ నాయకులు అంతా కృషి చేశారన్నారు. బీజేపీ వ్యక్తులకు తాము వ్యతిరేకం కాదని.. బీజేపీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అందుకే బీజేపీ అభ్యర్థిని మేయర్ అభ్యర్థిగా ఓడించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ కు ఓటు వేస్తే అనంతపురం నగరం అభివృద్ధి చెందదు అంటూ బెదిరింపు ధోరణి సరికాదన్నారు. నగర అభివృద్ధికి సీపీఐ పార్టీ తరపున తాము రమేష్ గౌడ్ కు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయకార్యదర్శి రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన మాతృమూర్తి లక్ష్మీదేవమ్మ

గెలుపును ఖరారు చేసుకున్న కెఎన్ పల్లి సురేష్

మడకశిర , నవంబర్ 5,మనంన్యూస్ : గుడిబండమండలం,పంచాయతీ కేంద్రమైన కెఎన్ పల్లిలో గుడిబండ మండలం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి లక్ష్మీ దేవమ్మ వారి సైకిల్ గుర్తుకు తన ఓటును వేసి తన మాతృమూర్తి విజయంను తనయుడు తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తల్లి గెలుపునుఖరారుచేసుకున్నారు. గురువారం కెఎన్ పల్లి గ్రామ పోలింగ్ స్టేషన్ లో ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిబండ మండలం లోని ప్రతిఒక్కరు తమఓటు హక్కును తప్పకుండా వినియోగించు కోవాల్సిందిగా కెఎన్ పల్లి సురేష్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



తమ ఓటు హక్కును వినియోగించుకున్న

చైర్మన్ లక్ష్మీనారాయణ దంపతులు

మడకశిర, నవంబర్ 05,మనంన్యూస్: మడకశిర మండలం మెళవాయి పంచాయతీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో గురువారంరాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణతో పాటు అతని సతీమణి కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ప్రతి ఓటరు మహాశయులు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించు కోవాల్సిందిగా చైర్మన్ విజ్ఞప్తి చేసారు. అదేవిదంగా మెళవాయి పంచాయతీ కూటమి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి జె. నారాయణగౌడ కూడా తన ఓటును సైకిల్ గుర్తుకు వేసి తన విజయంను ఖరారు చేసకోవడం విశేషం.



అమరాపురంమండలంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్

■ అత్యధికశాతం ఆలదపల్లి అతి తక్కువశాతం అమరాపురం- 1 ■ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫిజుల్లా

అమరాపురం, నవంబర్ 05,మనంన్యూస్:
అమరాపురం మండలంలో గురువారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా ప్రశాంతవాతావరణంలో పోలింగ్ జరిగింది. ఈ సందర్భంగా మండల ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి సయ్యద్ హఫిజుల్లా మాట్లాడుతూ మండలంలోని 16ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక శాతం ఆలదపల్లి, అతి తక్కువ శాతం అమరాపురం 1వ ఎంపీటీసీ స్థానంలో పోలింగ్ జరిగినట్లు ఆయన వివరించారు. ఆలదపల్లిలో మొత్తం ఓట్లు 1625,పోలైన ఓట్లు1417,వాటిలో స్త్రీలు 704,పురుషులు 713,(87.20)శాతం. అమరాపురం 1మొత్తం ఓట్లు 3787,పోలైన ఓట్లు 2376 వాటిలో స్త్రీలు 1232,పురుషులు 1144.(62.74)శాతం. అమరాపురం 2మొత్తం ఓట్లు 3787,పోలైన ఓట్లు 2678,స్త్రీలు 1359,పురుషులు 1319(70.72)శాతం.బసవనపల్లి మొత్తం ఓట్లు 3647,పోలైన ఓట్లు 2818,స్త్రీలు 1403,పురుషులు 1415(77.27)శాతం. హలుకూరు 1మొత్తం ఓట్లు 2668,పోలైన ఓట్లు 1994,స్త్రీలు 1032,పురుషులు 962(74.77)శాతం.హలుకురు 2,మొత్తం ఓట్లు 2668, పోలైనఓట్లు 1905,స్త్రీలు









968,పురుషులు 937,(71.40)శాతం. హేమావతి మొత్తం ఓట్లు 1,2502,పోలైన ఓట్లు 1577,స్త్రీలు 788,పురుషులు 789(63.03).హేమావతి 2,మొత్తం ఓట్లు 2565,పోలైన ఓట్లు 1902,స్త్రీలు 950,పురుషులు 952(74.15).హేమావతి 3,మొత్తం ఓట్లు 2571,పోలైన ఓట్లు 1977,స్త్రీలు 920,పురుషులు 1057(76.90).మద్దనకుంట మొత్తం ఓట్లు 2622,పోలైన ఓట్లు 2466,స్త్రీలు 1257,పురుషులు 1209,(75.51) నిద్రగట్ట మొత్తం ఓట్లు 2622,పోలైన ఓట్లు 1806,స్త్రీలు 896,పురుషులు 910(68.88)శాతం.కె. శివరం 4238,పోలైన ఓట్లు 3057,స్త్రీలు 1533,పురుషులు 1524(72.13)శాతం. తమ్మడేపల్లి 1,మొత్తం ఓట్లు 2772,పోలైన ఓట్లు 2153,స్త్రీలు 1088,పురుషులు 1065,(77.67)శాతం.తమ్మడేపల్లి 2,మొత్తం ఓట్లు 2778,పోలైన ఓట్లు 2144,స్త్రీలు 1094,పురుషులు 1050(77.18)శాతం. వలస మొత్తం ఓట్లు 3484,పోలైన ఓట్లు 2397,స్త్రీలు 2811,పురుషులు 1414(80.68)శాతం. వి. అగ్రహారం మొత్తం ఓట్లు 2702,పోలైనఓట్లు 2197,స్త్రీలు 1085,పురుషులు 1112(81.30శాతం. పోలనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి. రామారావు, తహసీల్దార్ బి. హనుమంతు, ఎస్ఐ ఎస్. వలీబాషా. డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కణేకల్ మండలంలో 74.80 శాతం పోలింగ్ నమోదు

కళేకుర్తిలో అత్యధికం..కణేకల్-3లో అత్యల్పం

కణేకల్, నవంబరు 5 మనం న్యూస్ :
మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మొత్తం 74.80 శాతంపోలింగ్నమోదైనట్లు అధికారులు వెల్లడిం చారు. మండల పరిధిలోని 19 గ్రామాల పరిధిలో 58 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 53,482 మంది ఓటర్లకు గాను 40,005 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.గ్రామాల వారీగా పరిశీలిస్తే కళేకుర్తిలో అత్యధికంగా 86.87 శాతం, జక్కల వాడికిలో 82.08,తుంబిగనూరులో80.18, హనక నహాళ్లో 79.80, బ్రహ్మసముద్రంలో 79.40, ఎన్.హనుమాపురంలో 78.51, హులికెరలో

MPTC/ZPTC	PS	TOTAL VOTES	9AM		11:00 AM		1:00 PM		3:00 PM		5:00 PM	
			Votes Polled	% Polled	Votes Polled	% Polled	Votes Polled	% Polled	Votes Polled	% Polled	Votes Polled	% Polled
Bennikal	2	1,813	282	17.48%	632	39.18%	1,020	63.24%	1,179	73.09%	1,227	76.07%
Beemhasamudram	4	3,441	491	14.27%	1,070	31.10%	1,883	54.72%	2,493	72.45%	2,732	79.40%
Ganigera	3	2,864	411	14.35%	905	31.60%	1,438	50.21%	1,870	65.29%	2,093	73.08%
Garudachedu	3	2,805	351	12.51%	891	31.41%	1,457	51.94%	1,928	68.73%	2,189	78.04%
Hanakanahal	3	2,629	521	19.82%	1,074	40.85%	1,656	62.99%	2,028	77.14%	2,098	79.80%
Hulikera	6	4,876	653	13.39%	1,698	34.83%	2,655	54.43%	3,294	67.53%	3,826	78.43%
Jakkalavadiki	2	1,835	247	13.45%	576	31.37%	966	52.61%	1,329	72.39%	1,507	82.08%
Kalekurthy	4	2,978	576	19.34%	1,214	40.77%	1,831	61.48%	2,379	79.89%	2,587	86.87%
Kanekal-I	3	3,180	445	13.99%	922	28.99%	1,520	47.80%	2,062	64.84%	2,203	69.28%
Kanekal-II	3	3,180	358	11.26%	1,023	32.17%	1,680	52.83%	1,979	62.23%	2,157	67.83%
Kanekal-III	3	3,180	381	11.98%	830	26.10%	1,309	41.16%	1,691	53.18%	2,052	64.53%
Kanekal-IV	4	4,240	525	12.38%	1,208	28.49%	1,975	46.58%	2,440	57.55%	2,812	66.32%
Kanekal-V	3	3,184	226	7.10%	675	21.20%	1,379	43.31%	1,687	52.98%	2,209	69.38%
Malyam	3	2,527	494	19.55%	1,017	40.25%	1,540	60.94%	1,844	72.97%	1,967	77.84%
N Hanumapuram	2	1,638	270	16.48%	544	33.21%	900	54.95%	1,156	70.57%	1,286	78.51%
Sollapuram	2	1,659	259	15.61%	640	38.58%	932	56.18%	1,126	67.87%	1,218	73.42%
Thumbiganur	2	2,079	346	16.64%	615	29.58%	1,086	52.19%	1,380	66.38%	1,667	80.18%
Yerraguntа-II	3	2,787	439	15.75%	965	34.63%	1,516	54.40%	1,927	69.14%	2,132	76.50%
Yerraguntа-I	3	2,784	529	19.00%	1,040	37.36%	1,549	55.64%	1,855	66.63%	2,043	73.38%

78.43,మల్యం77.84, యర్రగుంట-2లో 76. 50,బెణ్ణికల్లో76.07శాతం పోలింగ్ నమోదైంది. అలాగేగణిగెరలో 73.08, సోళ్లాపురంలో 73.42, యర్రగుంట-1లో 73.38, గరుడ చేడులో 78.04శాతం నమోదైంది. కణేకల్-1లో 69.28, కణేకల్-2లో67.83,కణేకల్-3లో64.53, కణేకల్-4లో 66.32, కణేకల్-5లో 69.38 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.



ఓటడిగే తీరిక లేదా..? ఓటేసే ఓపిక లేదా..? ఇదేం ఎన్నికల విచిత్రం!

– గెలుపుపై కొందరికి గంపెడాశ.. ఓటమిపై మరికొందరికి ముందస్తు నిరాశ.. గడప తొక్కని అభ్యర్థులతో ఓటర్లలో అసంతృప్తి!

–ఓటర్ స్లిప్పు లేదు.. పలకరింపు లేదు.. ప్రచార సందడి లేదు.. తగ్గిన పోలింగ్‌పై గ్రామాల్లో ఆసక్తికర చర్చ!

– ఓటు వేయడం ప్రజల హక్కు.. గెలిచిన వారిని నిలదీయడం బాధ్యత.. నాయకుల నిర్లక్ష్యమా..? ఓటర్ల నిరాసక్తతా..

గోరంట్ల నవంబర్ 5 మనం న్యూస్ : “ఏమండీ మామా.. ఎన్నికలైపోయాయట కదా.. ఓటు వేసి వచ్చారా..?”

“ఎందుకు అల్లుడూ.. నాకు ఓటేయమని అడగడానికి ఏ నాయకుడైనా వచ్చాడా..? మా ఇంటి గడప తొక్కిన అభ్యర్థి కనిపించలేదు.. ఓటర్ స్లిప్పు ఇచ్చిన నాథుడూ లేడు.. మా ఓటు ఏ బూతులో ఉందో చెప్పినవాడూ లేడు..!”

“అదేంటి మామా.. నాయకుడు రాలేదని మన ఓటు హక్కును వదులుకుంటామా..? రేపు గెలిచినోడు పని చేయకపోతే నిలదీయాలంటే ముందు మనం ఓటు వేయాలి కదా..!” “అవున్లే అల్లుడూ.. ఓటు అడగడానికి రాని నాయకుడిని ప్రశ్నించాలి.. ఓటు వేయడానికి వెళ్లని మనల్ని కూడా మనం ప్రశ్నించుకోవాలి కదా..!” మరోచోట ఇద్దరు మహిళల మధ్య ఇదే అంశంపై ఆసక్తికర సంభాషణ..

“ఏమే కోడలా.. ఈసారి మన ఊరి ఎన్నికల్లో ఎవరికి ఓటేశావ్..?”

“అత్తమ్మా.. ఎవరు వచ్చి ఓటేయమని అడిగారు..? ఎవరు మా సమస్యలు అడిగారు..? ఎవరు ప్రచారానికి వచ్చారు..? అందుకే వెళ్లలేదు..!”

“అదేంటే కోడలా.. మన ఓటు మన హక్కు. నాయకుడు రాకపోయినా మనకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వదులుకోకూడదు. గెలిచిన తర్వాత పనులు చేయకపోతే ప్రశ్నించే అధికారం కూడా మనకే ఉంది కదా..!”

ఇవి సరదా సంభాషణలుగా కనిపించినా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్కడక్కడ కనిపించిన పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు ఓటు అడగడానికి గడప తొక్కని అభ్యర్థులు.. మరోవైపు వివిధ కారణాలతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లని ఓటర్లు.. వెరసి తగ్గిన ఓటింగ్ శాతం వెనుక అసలు కారణాలపై ఆసక్తికర చర్చ సాగుతోంది.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన కొందరు అభ్యర్థులు కనీసం ఓటు అడగడానికి కూడా ప్రజల వద్దకు రాలేదని కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు వాపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో పరిష్కరిస్తామని చెప్పిన సమస్యలను ఇప్పుడు ఎక్కడ నిలదీస్తారోననే భయమా..? గెలుపుపై ముందస్తు ధీమానా..? లేక ఓటమి తప్పదనే నిరాశా..? కారణం ఏదైనా ప్రజలకు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది.

కొంతమంది అభ్యర్థులు గెలుపుపై అతివిశ్వాసంతో ప్రచారాన్ని తేలికగా తీసుకున్నారనే అభిప్రాయాలు వినిపిస్తుండగా.. మరికొందరు ఓటమి అంచనాలతో ప్రచారానికే దూరంగా ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రచార ఖర్చులు, ఆశించిన ఏర్పాట్లు, స్థానిక నాయకుల సహకారం వంటి అంశాలు కూడా కొన్ని ప్రాంతాల్లో ప్రచారంపై ప్రభావం చూపాయనే చర్చ సాగుతోంది. ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఒక ఎత్తయితే.. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహారశైలి మరో ఎత్తు. ప్రజల సమస్యలపై స్పందించకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ధోరణి ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల ముందు గడపగడపకు తిరిగే నాయకులు.. ఎన్నికల తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండకపోతే విశ్వాసం ఎలా పెరుగుతుంది..? అభ్యర్థుల గెలుపోటముల లెక్కలు వేసుకునే ముందు ప్రజల మనసుల్లో తమకు ఎంత స్థానం ఉందో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందనే చర్చ సాగుతోంది.

అయితే అభ్యర్థులు ఓటు అడగడానికి రాలేదని, ఓటర్ స్లిప్పులు అందలేదని ఓటు వేయకుండా ఉండటం కూడా సరైన పరిష్కారం కాదు. ఓటు వేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యత. తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవడం ఎంత ముఖ్యమో.. గెలిచిన ప్రజాప్రతినిధిని నిలదీయడం, హామీల అమలుపై సమాధానం కోరడం, అభివృద్ధి పనులపై ప్రశ్నించడం కూడా అంతే ముఖ్యం. స్థానిక ఎన్నికలంటే కేవలం గెలుపోటముల లెక్కలు కాదు.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య ఉండాల్సిన నమ్మకానికి పరీక్ష. ఆ నమ్మకం తగ్గితే ఎన్నికల ప్రక్రియపైనే నిరాసక్తత పెరిగే ప్రమాదం ఉంది. ఓటరు విలువను నాయకులు గుర్తించాలి.. ఓటు హక్కు విలువను ప్రజలు మరువకూడదు. చివరికి మామ చెప్పిన మాట ఒక్కటే.. “ఓటు అడగడానికి నాయకుడు మా ఇంటికి రాకపోయినా.. మా ఓటు హక్కును మాత్రం మేమే వదులుకోకూడదు. గెలిచిన తర్వాత మా గడపకు రాని నాయకుడిని మాత్రం తప్పకుండా నిలదీయాలి!”

పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత.. క్షేత్రస్థాయిలో పరిశీలన

– గోరంట్ల బాయ్స్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ అంకిత సురానా

– ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసులకు దిశానిర్దేశం

గోరంట్ల, నవంబర్ 5 మనం న్యూస్: ఎన్నికల విధుల్లో అప్రమత్తతే కీలకం.. ఓటర్లకు భద్రతపై భరోసా కల్పించడమే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేయాలని అడిషనల్ ఎస్పీ అంకిత సురానా సూచించారు. గురువారం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆమె సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.



ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. 90 శాతం పోలింగ్ నమోదు

– ఉదయం మందకొడిగా.. మధ్యాహ్నం ఊపందుకున్న ఓటింగ్

– 22,710 మంది ఓటర్లకు గాను 20,554 మంది ఓటు వినియోగం.. పటిష్ట భద్రత నడుమ ముగిసిన పోలింగ్

పుట్టపర్తి, నవంబర్ 5, మనం న్యూస్: ఎన్నికల సమరం ముగిసింది.. ఓటరు తీర్పు కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి. పుట్టపర్తి మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, పోలీసుల పటిష్ట భద్రత నడుమ పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. ఉదయం తొలి గంటల్లో ఓటింగ్ మందకొడిగా సాగినప్పటికీ సమయం గడిచేకొద్దీ ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు 11.5 శాతం, 11 గంటలకు 35.7 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 55.8 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి ఓటింగ్ శాతం 71.3కు చేరుకుంది. ముఖ్యంగా పెడబల్లి, నిడిమామిడి, వెంగళమ్మ చెరువు, జగరాజుపల్లి గ్రామాల్లో





ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని పరిశీలించేందుకు జడ్పీటీసీ జనసేన అభ్యర్థి చిలకం మధుసూదన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఏవీ రమణారెడ్డి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం తలెత్తకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సెల్‌ఫోన్లను అనుమతించకపోవడంతో పాటు, కేంద్రాల సమీపం వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. మొత్తంగా ఓటర్లు ఉత్సాహంగా తరలిరావడంతో మండలంలో 90 శాతం పోలింగ్ నమోదైంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్లు చురుగ్గా పాల్గొనడం ఎన్నికల పట్ల వారిలో ఉన్న చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు అభ్యర్థుల భవితవ్యం ఓట్ల లెక్కింపు వరకు ఉత్కంఠగా మారింది.

గోరంట్లలో ఓటింగ్ సందడి.. 70.46 శాతం పోలింగ్ నమోదు!

– గౌనివారిపల్లిలో అత్యధికంగా 85.92 శాతం.. గోరంట్ల-2లోని 36వ కేంద్రంలో అత్యల్పంగా 55.31 శాతం

– బూదిలి, నర్సింపల్లి, వాడిగెపల్లి, పాలసముద్రంలోనూ ఓటర్ల ఉత్సాహం.. బ్యాలెట్ పెట్టెల్లో అభ్యర్థుల భవితవ్యం

గోరంట్ల, నవంబర్ 5, మనం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గోరంట్ల మండలంలో నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరగా, మహిళలు, పురుషులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని 37 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 33,114 మంది ఓటర్లకు గాను 23,334 మంది ఓటు వేయడంతో 70.46 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని వివిధ గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన గణాంకాలను పరిశీలిస్తే గౌనివారిపల్లి పరిధిలోని 20వ పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 85.92 శాతం పోలింగ్ నమోదైంది. బూదిలి పరిధిలోని 56 నుంచి 59వ పోలింగ్ కేంద్రాల్లో 70.95 శాతం నుంచి 79.69 శాతం వరకు ఓటింగ్ నమోదైంది. నర్సింపల్లి పరిధిలోని కేంద్రాల్లో 75 నుంచి 76 శాతం మధ్య, వడిగెపల్లి పరిధిలో 71 నుంచి 76 శాతం మధ్య పోలింగ్ జరిగింది.వెంకటరమనపల్లి పరిధిలోని 52 నుంచి 55వ పోలింగ్ కేంద్రాల్లో సుమారు 78 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలసముద్రం పరిధిలోని 67, 68, 69వ కేంద్రాల్లో 72 నుంచి 77 శాతం వరకు పోలింగ్ నమోదైంది. రెడ్డిచెరువుపల్లి పరిధిలోని 66వ పోలింగ్ కేంద్రంలోనూ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.గోరంట్ల పట్టణ పరిధిలోని 3, 4, 5, 6 క్లస్టర్లకు చెందిన 38 నుంచి 51వ పోలింగ్ కేంద్రాల్లో సుమారు 53 శాతం నుంచి 69.78 శాతం వరకు ఓటింగ్ నమోదైంది. గోరంట్ల-1 పరిధిలోని మూడు కేంద్రాల్లో కలిపి 64.22 శాతం, గోరంట్ల-2 పరిధిలోని మూడు కేంద్రాల్లో 60.78 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు గోరంట్ల-2 పరిధిలోని 36వ పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 55.31 శాతం ఓటింగ్ నమోదైంది.



మొత్తంగా మండలంలోని 37 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ పెట్టెల్లో నిక్షిప్తమైంది. ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



త్కంఠకు తెర.. భారీగా నమోదైన ఓటింగ్..

- నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి.. 85 శాతం పోలింగ్ నమోదు
- మహిళా ఓటర్లదే పైచేయి.. మొత్తం 20,022 మంది ఓటు హక్కు వినియోగం

నల్లచెరువు నవంబర్ 05 మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించిన నల్లచెరువు మండల స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ పోటీలో ఉండటంతో ఈ ఎన్నికపై రాష్ట్రస్థాయిలోనూ ప్రత్యేక ఆసక్తి నెలకొంది.గత కొద్ది రోజులుగా సాగిన ఉత్కంఠభరిత ప్రచారానికి పోలింగ్‌తో తెరపడింది.మండలవ్యాప్తంగా మొత్తం 85 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 20,022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 10,024 మంది ఉండగా, పురుష ఓటర్లు 9,998 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 26 ఓట్లు అధికంగా వేయడం విశేషం. దీంతో ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎన్నికల అధికారులు మండలవ్యాప్తంగా 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.భారీగా నమోదైన పోలింగ్‌తో ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల ఫలితాలపై పడింది. ముఖ్యంగా పరిటాల శ్రీరామ్ రాజకీయ భవితవ్యంపై ఆసక్తి నెలకొనగా, ఓటర్లు ఎవరికి పట్టం కట్టారన్నది ఫలితాల వెల్లడి తర్వాత తేలనుంది.

ఉత్సాహముతో గ్రామీణ ఓటర్లు ఓటు హక్కు వినియోగం

- తనకల్లు మండలంలో 75.98 శాతం పోలింగ్ నమోదు

తనకల్లు,నవంబర్05మనంన్యూస్:-మండలంలో గురువారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు 75.98 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం కొంత మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొర్తికోట గ్రామంలో ఓ వికలాంగుడు వాకర్ సాయంతో పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. మరోవైపు తవళం, గందోడువారిపల్లి గ్రామాల్లో సాయంత్రం 5.30 గంటలు దాటినా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ కొనసాగడంతో ఓటింగ్ నిర్వహించారు. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అభ్యర్థుల రాజకీయ భవితవ్యం ఓటర్ల తీర్పుపై ఆధారపడి ఉండటంతో ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.



ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల, పోలింగ్

అమడగూరు నవంబర్ 5 మనం న్యూస్: అమడగూరు మండలంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ మండలంలోని,ఎనిమిది ఎంపీటీసీ ఒకటి జడ్పిటిసి బరిలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలో మొత్తం ఓటర్లు 23 238 ఓటర్లు సంఖ్య, అందులో 8491 ఫిమేల్ సంఖ్య వన్ 8 680 మంది ఆదర్శ్ వన్ మొత్తం ఓటర్లు సంఖ్య 17,172 ఓటు శాతం 73.89 శాతం ఓటర్లు ప్రశాంతంగా జరిగింది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సీఐ ఎస్ఐ భారీ పోలీస్ బందోబస్తు తో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా విజయవంతంగా జరిగింది ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు సాయంకాలం ఐదు గంటల సమయం ముగించిన ప్రకారం ఈ విధంగా పోలింగ్ వార్డుల ప్రకారంగా జరిగింది



ప్రశాంతంగా ముగిసిన గోరంట్ల ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్

- 75.53 శాతం ఓటింగ్ నమోదు.. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు
- మలసముద్రంలో స్వల్ప ఉద్రిక్తత మినహా అంతటా ప్రశాంత వాతావరణం.. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

గోరంట్ల, నవంబర్ 5, మనం న్యూస్: ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలు ఫలించడంతో గోరంట్ల మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనడంతో మొత్తం 75.53 శాతం ఓటింగ్ నమోదైంది. మండల పరిధిలో పురుష ఓటర్లు 22,799 మంది, మహిళా ఓటర్లు 22,373 మంది కలిపి మొత్తం 45,172 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సందడి కనిపించింది. మహిళలు, వృద్ధులు సైతం పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేశారు. వాతావరణం చల్లగా ఉండడంవల్ల పలువురు ఉదయం నుండే ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. మండల పరిధిలోని మలసముద్రం గ్రామంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నప్పటికీ, మిగిలిన ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కొనసాగింది. గోరంట్ల సీఐ



బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. మొత్తంగా స్వల్ప ఉద్రిక్తత మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంతో మండల ప్రజలు సైతం ఊరట చెందారు. ఓటర్ల తీర్పు ఎవరికి అనుకూలంగా నిలుస్తుందోనన్న ఉత్కంఠ అభ్యర్థుల, రాజకీయ వర్గాల్లో నెలకొంది

ఉత్కంఠకు తెర.. భారీగా నమోదైన ఓటింగ్..

- నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి.. 85 శాతం పోలింగ్ నమోదు
- మహిళా ఓటర్లదే పైచేయి.. మొత్తం 20,022 మంది ఓటు హక్కు వినియోగం

నల్లచెరువు నవంబర్ 05 మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించిన నల్లచెరువు మండల స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ పోటీలో ఉండటంతో ఈ ఎన్నికపై రాష్ట్రస్థాయిలోనూ ప్రత్యేక ఆసక్తి నెలకొంది.గత కొద్ది రోజులుగా సాగిన ఉత్కంఠభరిత ప్రచారానికి పోలింగ్‌తో తెరపడింది.మండలవ్యాప్తంగా మొత్తం 85 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 20,022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 10,024 మంది ఉండగా, పురుష ఓటర్లు 9,998 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 26 ఓట్లు అధికంగా వేయడం విశేషం. దీంతో ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఓటర్లు



ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎన్నికల అధికారులు మండలవ్యాప్తంగా 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.భారీగా నమోదైన పోలింగ్‌తో ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల ఫలితాలపై పడింది. ముఖ్యంగా పరిటాల శ్రీరామ్ రాజకీయ భవితవ్యంపై ఆసక్తి నెలకొనగా, ఓటర్లు ఎవరికి పట్టం కట్టారన్నది ఫలితాల వెల్లడి తర్వాత తేలనుంది.

ప్రశాంతతను లోపించిన పరిషత్ ఎన్నికలు..

కుందుర్పి నవంబర్ 5 మనం న్యూస్ : మండలంలో పలు గ్రామాల్లోని గురువారం జరిగిన పరిషత్ ఎన్నికలలో ప్రశాంతత లోపించింది అనడంలో సందేహం లేదు. కుందుర్పిలో ఒకటి, రెండు సెగ్మెంట్లు, బెస్తరపల్లి కేంద్రంలో ఉద్రిక్తత, తోపులాట ,వాగ్వివాదంలు, మహంతపురంలో పోలింగ్ బూతులు బార్య ఒకరి ఓటు మరొకరు భర్త వేస్తుండగా ఎమ్మెల్యే గుర్తించి అలా చేయడం సబబు కాదని వసంతృప్తి వ్యక్తం చేశారు. తద్వారా సిబ్బంది ఏమి చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా కుందుర్పి రెండు సెగ్మెంట్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద తొలత ప్రారంభంలో గంటలపాటు వరుస క్రమంలో నిలిచేలా బారులు తీరారు. కుందుర్పి రెండో సెగ్మెంట్లో టిడిపి శ్రేణులు 18 ఓట్లను రెగ్గింగ్ చేశారని ఆరోపిస్తూ వైసిపి నాయకులు కాసేపు ఇరువురు మధ్యన ఘర్షణ వాతావరణం తలెత్తింది. వీరిద్దరి మధ్యన తోపులాట దాడికి యత్నించారు. ఎట్టకేలకు చివరికి విలేకరులు ఎస్సై అధికారికి సమాచారం ఈ ఘటన పై చేరవేగా పోలింగ్ ముగింపు సమయంలో ఇరు వర్గాల వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి వచ్చేలా చెక్కపెట్టారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి 90



ఏళ్ల దాటిన కురువృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా కుందుర్పిలో క్రింద గేరి వారిని ఎంపీపీ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నిర్వహించకుండా, వీరిని ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహించి, పైగేరి వారిని ఉన్నత పాఠశాలలో కేంద్రం నిర్వహించడం విడి క్రింది గిరి ఎంపీపీ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నిర్వహించగా, ఓటర్లకు ఓటు వేసి వేయడానికి రెండు కిలోమీటర్ల దూరం సంచరించలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనా పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అనుకూలంగా ఏర్పాటు చేయలే కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని ఆందోళన చెందారు.

ఓటర్లు భయపడవద్దు ధైర్యంగా ఓటేయండి... .

-ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అమిలినేని.
-అన్నీ బూతులను కలియ తిరిగిన ఎమ్మెల్యే

కుందుర్పి నవంబర్ 5, మనం న్యూస్. : స్థానిక సంస్థలు జెడ్పిటిసి ఎంపీటీసీ ఓటర్లు భయపడొద్దు ధైర్యంగా ఓటు వేయండి అని, ఓటర్లకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అమిలినేని సురేంద్రబాబు భరోసా ఇచ్చారు.



గురువారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని శెట్టూరు మండలం చెర్లోపల్లి, లక్ష్మంపల్లి, కుందుర్పి మండలంలోని మండల కేంద్రమైన కుందుర్పి,మజరా బండమీదపల్లి,బెస్తరపల్లి నిజవల్లి, మాలయనూరు, వడ్డీపాళ్యం, శ్రీమజ్జనపల్లి, మహంతపురం, జంబగుంపుల, అల్లాపురం, బసాపురం, యరగుంట, ఎనుములదొడ్డి గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని తెలుసుకునేందుకు ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్ర బాబు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిని ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టీడీపీ, కూటమి నాయకులతో మాట్లాడి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఓటర్లు పూర్తి స్థాయిలో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సూచించారు.

9

కుందుర్పిలో 78.4శాతం నమోదైన పోలింగ్....


-మొత్తం ఓటర్లు 44470. . -ఓటు హక్కును వినియోగించుకున్న 34,879మంది ఓటర్లు. - 9,591 మంది ఓటర్లు గైర్హాజరు.



. .

కుందుర్పి నవంబర్ 5 మనం న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో మండలంలో మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల బరిలోను 15 మంది ఎంపీటీసీ అభ్యర్థులు, ఒకరు జడ్పిటిసి స్థానాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. ఈ క్రమంలోనే మండల వ్యాప్తంగా 65.18% ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుని సద్వినియోగం చేసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మండలంలో 46 పోలింగ్ స్టేషన్లో ఉండగా 15 ఎంపీటీసీ స్థానాలలోనూ ఒక జడ్పిటిసి స్థానానికి మొత్తం 440 మంది ఓటర్లకు గాను 34,879 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 9,591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించకుండా గైరాయిజర్ అయ్యారు. అందులో భాగంగా పురుషులు 17,488 మంది,17,391, మెత్తం 34,879మంది ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం విశేషం. మల్లన్నూరు గ్రామపంచాయతీలో వైసీపీ మండల జడ్పిటిసి అభ్యర్థి ఎస్కే శ్రీదేవి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఎస్సై జి మహేష్ ఆధ్వర్యంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ స్పందన బస్సు నిర్వహించారు.

ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్



ఆత్మకూరు నవంబర్ 5 మనంన్యూస్ : ఆత్మకూరు మండలంలో జరిగిన స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు మండల వ్యాప్తంగా జడ్పిటిసి జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల పోలింగ్ జరిగింది మండల వ్యాప్తంగా 33 వేల 381 ఓటర్లు ఉండగా 26, 088 ఓట్లు పోలయ్యాయి 78.02శాతం పోలైనట్లు అధి కారులు తెలియజేశారు పోలింగ్ బూత్లను బందోబస్తుతోజిల్లా కేంద్రంలో తరలించారు

మండలంలో 76.22 శాతం పోలింగ్ నమోదు

16 ఎంపీటీసీ స్థానాలకు 35,677 మంది ఓటర్ల ఓటు హక్కు వినియోగం

బొమ్మనహాల్, నవంబరు 5 మనంన్యూస్ : మండల వ్యాప్తంగా గురువా రం నిర్వహించిన రెండో విడత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో 76.22 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండలంలోని 16ఎంపీటీసీస్థానాలకు సంబంధించి మొత్తం 46,808 మంది ఓటర్లుఉండగా,వారిలో35,677 మందితమఓటుహక్కును వినియోగించుకు న్నారు.వీరిలో 17,837మందిపురుషులు, 17,834మంది మహిళలు, ఆరుగు రు ఇతరఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 76.22 శాతం మంది ఓటింగ్లో పాల్గొన్నట్లుఅధికారులు ప్రకటించారు.మండల వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను అధికారులు పర్యవేక్షించగా, పోలింగ్ శాతం వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిఅధికారికంగా వెల్లడించారు.మండలవ్యాప్తంగాపోలింగ్శాతం మొత్తం ఓటర్లు:46,808ఓటువేసినవారు: 35,677 పోలింగ్ శాతం: 76.22 శాతం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మవరం టాప్.. గోరంట్లలో అత్యల్ప పోలింగ్

- జిల్లావ్యాప్తంగా 82.40 శాతం ఓటింగ్ నమోదు.. 9,35,970 మంది ఓటర్ల వినియోగం
- 91.45 శాతంతో ధర్మవరం ప్రథమ స్థానం.. 75.53 శాతంతో గోరంట్ల చివరి స్థానం

పుట్టపర్తి, నవంబర్ 5, మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో నిర్వహించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 31 మండలాల్లో నమోదైన పోలింగ్ శాతాల్లో గణనీయమైన వ్యత్యాసం కనిపించింది. ధర్మవరం మండలం 91.45 శాతం పోలింగ్‌తో జిల్లాలో మొదటి స్థానంలో నిలవగా, గోరంట్ల మండలం 75.53 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. జిల్లా మొత్తం మీద 82.40 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 11,35,917 మంది ఓటర్లకు గాను 9,35,970 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండలాల వారీగా పోలింగ్ శాతం ఇలా..

జిల్లాలో అత్యధిక పోలింగ్ నమోదైన మండలాల్లో ధర్మవరం 91.45 శాతంతో మొదటి స్థానంలో ఉండగా, పెనుకొండ 91.44 శాతంతో రెండో స్థానంలో, పుట్టపర్తి 90.50 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. అనంతరం నల్లచెరువు 88.86 శాతం, గండ్లపెంట 87.89 శాతం, రొళ్ల 87.70 శాతం, అగళి 87.45 శాతం, అమడగూరు 85.66 శాతం, గుడిబండ 85.56 శాతం, సోమందేపల్లి 85.18 శాతం పోలింగ్ నమోదైంది.

అలాగే తాడిమర్రి 84.68 శాతం, మడకశిర 84.66 శాతం, హిందూపురం 84.24 శాతం, బుక్కపట్నం 84 శాతం, రొద్దం 83.40 శాతం, తలుపుల 83.23 శాతం, చిలమత్తూరు 82.66 శాతం, కనగానపల్లి 82.52 శాతం, బత్తలపల్లి 80.82 శాతం, ఓడిచెరువు 80.45 శాతం, కదిరి 80.31 శాతం పోలింగ్ నమోదైంది.

ఇక అమరాపురం 79.95 శాతం, పరిగి 79.76 శాతం, చెన్నేకొత్తపల్లి 79.46 శాతం, ఎన్.పి.కుంట 78.83 శాతం, నల్లమాడ 78.77 శాతం, రామగిరి 77.15 శాతం, తనకల్లు 75.98 శాతం, ముదిగుబ్బ 75.57 శాతం, గోరంట్ల 75.53 శాతం పోలింగ్‌తో చివరి స్థానంలో నిలిచాయి.

32 జెడ్పీటీసీ, 377 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు

జిల్లాలో మొత్తం 32 జెడ్పీటీసీ స్థానాలు, 377 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 11,35,917 మంది ఓటర్లలో 9,35,970 మంది ఓటు వేయడంతో జిల్లా సగటు పోలింగ్ 82.40 శాతంగా నమోదైంది. మండలాల వారీగా పోలింగ్ గణాంకాలను పరిశీలిస్తే ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి మండలాల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదు కాగా, గోరంట్ల, ముదిగుబ్బ, తనకల్లు మండలాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేలేందుకు ఫలితాల కోసం ఆయా పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

ప్రముఖుల ఓటుతో ప్రజాస్వామ్య పండుగకు మరింత ప్రాధాన్యం!

---- కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప

---- భర్తతో కలిసి ఓటేసిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్.. ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్ శేఖర్



గోరంట్ల, నవంబర్ 5, మనం న్యూస్ : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని చాటుతూ పలువురు రాజకీయ ప్రముఖులు గురువారం జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోరంట్ల మండలంలో వివిధ పోలింగ్ కేంద్రాల్లో ప్రముఖులు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు.

గోరంట్ల మండల కేంద్రంలోని 32వ పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప తన సతీమణి వరలక్ష్మితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్ తన సతీమణి కుముద్వతితో పాటు నిమ్మల శిరీష్ కూడా ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీలో మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ ఎ ా రీ ట అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తన భర్తతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు ఒక విలువైన ఆయుధమని, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు.

అలాగే గోరంట్ల ఎంపీటీసీ-4 పరిధిలో శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోరంట్ల మోహన్ శేఖర్ ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఓటు విలువను గుర్తించి ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు బాధ్యతగా ఓటు వేయాలనే సందేశాన్ని ప్రముఖుల ఓటింగ్ కార్యక్రమం చాటిచెప్పింది.

కారు ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

నల్లచెరువు నవంబర్ 05 మనంన్యూస్: మండలపరిధిలోని పట్ల వాండ్ల పల్లి బస్టాప్ సమీపంలో 42వ జాతీయ రహదారిపై గురువారం ఉద యం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో మండల పరిధిలోని రాజన్నగారిపల్లికి చెందిన రాజారెడ్డి తీవ్రంగా గా యప డ్డారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం హుటా హు టిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి క్షేతగా త్రుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు బంధువులు పేర్కొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదని గల వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



గుంతకల్ చైర్మన్ గా గేలిచిన యశోదని మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి టీడీపీ శ్రేణులు

పామిడి నవంబర్ 05 మనం న్యూస్ స్థానిక మండల పరిధిలోనీ కొందరు టీడీపీ నాయకులు ఇటీవల స్థానిక గుంతకల్లు మున్సిపల్ ఎన్నికలలో గుంతకల్లు మాజీ శాసనసభ్యులు రామగౌని జితేంద్ర గౌడ్ కుటుంబసభ్య రాలు యశోద చైర్మెన్ గా గెలవడంతో వారి యువనేత పవన్ గౌడ్ ను వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ టీడీపీ శ్రేణులు ఖ రామాంజినేయులు, జింకల రామకృష్ణ,సూరి,మస్తాన్, దూదు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



బొమ్మనహాల్ నవంబర్ 5 మనంన్యూస్ : మండలం లోని డి.హెూన్నూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు దర్గా హెూన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రఫియా సుల్తానా ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య విస్తరణ అధికారి లక్ష్మీనాయక్, ఆరోగ్య పర్యవేక్షకురాలు జయభారతి, సామాజిక ఆరోగ్య అధికారి శారద, ఆరోగ్య కార్యకర్తలు జైరాజ్, షబానా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

భారీ పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు

బొమ్మనహాల్, నవంబరు 5, మనంన్యూస్: మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు.ఎన్నికల ప్రక్రియలోఎలాంటిగొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మండల ఎస్సై నభి రసూల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసేందుకు పోలీసులు తగిన భద్రత కల్పించారు. పోలీసుల సమర్థవంతమైన విధుల నిర్వహణతో మండలవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండాప్రశాంతంగాముగియడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.